# MALD. GOVT DEGREE & PG COLLEGE, GADWAL

## JOGULAMBA GADWAL DIST

# మన ఊరు-మన చరిత్ర

**STUDENT STUDY PROJECT**
**2022-23**

**SUBMITTED TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

**&**

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

**ON**

**MY VILLAGE:** Bureddypally
**MANDAL:** Dharoor
**DISTRICT:** Jogulamba Gadwal

**SUBMITTED BY**

**NAME OF THE STUDENT:** U. Parusha Ramudu
**HALL-TICKET NO:** 20033024405083
**PROGRAM:** Mana Ooru Mana charithra

(SUPERVISOR)

(COLLEGE COORDINATOR)

(DIST COORDINATOR)

(PRINCIPAL)

# -: మన ఊరు - మన చరిత్ర :-

## భౌగోళిక నైసర్గిక స్వరూపం

### i). జల వనరులు:-

మా గ్రామం పేరు బూరెడ్డిపల్లి (గ్రామం), ధరూర్ (మండలం), జోగులాంబ గద్వాల (జిల్లా). మా గ్రామంలో ఒక వాగు ఉన్నది. దానిని "కానిగల వాగు" అని పిలవటం జరుగుతుంది. అలాగే బావులు కూడా ఉన్నవి. అలాగే కొందరు తమ స్థలాలలో బోరుబావులను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

### ii). వనరులు:-

మా గ్రామంలో ఎలాంటి కొండలు, గుట్టలు కాని అలాగే బీడు భూములు లేవు. మా గ్రామం 4½ ఎకరాలలో విస్తరించి ఉంది. మా గ్రామంలో విస్తరించి ఉన్న భూమి మొత్తం పండే భూమి అయి ఉంటుంది. భూమి మొత్తం విస్తీర్ణం 720 ఎకరాలు. ఈ భూమి మొత్తం పండించే భూమి. ఈ 720 ఎకరాలు గల భూమి విస్తీర్ణంలో 75 బోరు బావులు ఉన్నాయి. ఈ 75 బోరు బావులు భూమి విస్తీర్ణంలో పండించే పంటలకు అనుకూలంగా ఉన్నాయి.

## చారిత్రక అంశాలు

### i). కాలానుగుణంగా వచ్చిన మార్పులు:-

మా గ్రామంలో అప్పటికి, ఇప్పటికి చాలా మార్పులు వచ్చాయి. అప్పటి కాలంలో ప్రజలకు తమకు ఎలాంటి తమ జీవన విధానం పై అవగాహన లేదు. అప్పట్లో ధనవంతుల కింద బానిసలుగా లేదా కూలీలుగా పని చేస్తూ వారి చెప్పినట్లు చేసేవారు పేద ప్రజలు. కాని కాలానుగుణంగా మార్పు చెందుతూ పేద ప్రజలు తమకు తాముగా స్వయంకృషితో పనిచేసి పేదరికాన్ని తొలగించుకుంటూ మధ్య తరగతి కుటుంబాల జాబితాలోకి

చేరారు.

## II. ఊళ్లో ఉన్న ఆలయాలు - వాటి ప్రాచీనత

### ఎ. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం:-





[గుడి ముందు]



[గుడి వెనుక]

ఆంజనేయ స్వామి దేవాలయం దక్షిణం వైపున మళ్ళడం జరిగింది
మా గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయానికి మూడు ద్వారాలు
ఉన్నాయి. దేవాలయంలో ఆంజనేయ స్వామితో పాటు వినాయక స్వామి
కూడా ఉన్నారు. అలాగే ఆంజనేయ స్వామి ముందు కొంత దూరంలో
నాగస్వామి కూడా రాతి రూపంలో వెలిశారు. అలాగే మరికొందరు
దేవుళ్ళు ఉన్నారు. ప్రతి సోమ, శని వారాలలో ఆలయాన్ని సుభ్రపరిచి
పూజలు చేస్తారు. అలాగే ప్రతి పండుగకు కూడా ఆంజనేయ స్వామిని
పూజించుకుని వారి మొక్కులను తీర్చుకుంటారు.

ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ రోజున అంగరంగ
వైభవంగా శ్రీరామనవమి పండుగను జరుపుకుంటారు. రాముడు, సీత,
లక్ష్మణుడు మరియు ఆంజనేయ స్వామి విగ్రహాలను పెద్దవారు వెండితో
లేదా రాగి విగ్రహాలను పండుగకు అలంకరిస్తారు.

అదే రోజున రాత్రి పల్లకి పై శ్రీరాముడుని, సీతని, లక్ష్మణుడిని
మరియు ఆంజనేయ స్వామిని అలంకరించి ఊరేగింపిస్తారు. శ్రీరామనవమి
రోజున ఆంజనేయ స్వామి వెలుతురుతో కాంతులను వెల్లివిరుస్తుంది.
పండుగ రోజున చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు కూడా రావడం జరుగుతుంది.
మధ్యాహ్నం సీతారాముల కళ్యాణం జరిగిన తరువాత అన్నదానం కూడా
చేయడం జరుగుతుంది.

ఒకప్పుడు ఊరి ప్రక్కన ఆంజనేయ స్వామి దేవాలయం ఉండేది.
కాని కాలాను గుణంగా దేవాలయం చుట్టూ నివాసాలను ఏర్పాటు
చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం గ్రామం మధ్యలో ఉంది.

b). సవారమ్మ అవ్వ దేవాలయం :-





సవారమ్మ అనగానే ఒక దేవి అవతారం గుర్తుకు వస్తుంది. సవారమ్మ దేవాలయం చిన్నదిగా ఉండి పైన ఒక చిన్న గుడిలో దేవి ఉండి నాలుగు పక్కల నాలుగు సింహాల విగ్రహాలు ఉన్నాయి. సవారమ్మ జాతర మా గ్రామంలో ఒక సంవత్సరం విడిచి మరొక సంవత్సరం జరుపుకుంటూ వస్తున్నారు. ఈ జాతరకు గొర్రెలను, కోళ్లను బలి ఇవ్వడం జరుగుతుంది

## 2. నాగప్పల స్వామి విగ్రహాలు:-





నాగస్వామి రాతి విగ్రహ రూపంలో ఉంటాయి. ప్రతి సంవత్సరంలో వర్షాకాలంలో వచ్చే నాగులచవితికి నాగులకు పాలతో అభిషేకం చేస్తారు. నాగులు అనేవి మా ఊరు పడమర వైపున నెలకొన్నాయి.

## ii). రామమ్మ - ఈశ్వరమ్మ దేవాలయం:-



రామమ్మ - ఈశ్వరమ్మ దేవేల ప్రత్యేకత అంటు ఏంటి లేదు. కాని ప్రతి పండుగకు దేవాలయాన్ని శుభ్రం చేసి పూజలు చేస్తారు. అలాగే పెళ్లైయిన వారు తమ కోరికలు కోరుకుంటారు. ముఖ్యంగా రామమ్మ - ఈశ్వరమ్మ దేవేలు చెక్క బొమ్మల రూపంలో ఉంటారు.

## iii). గ్రామ ప్రజల జీవన విధానం

మా గ్రామంలో ప్రజల జీవన విధానం గురించి చెప్పాలంటే వివిధ రకాల పనులు చేసుకుంటూ వారి జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు. అప్పటి కాలంలో ప్రజల జీవన విధానానికి ఇప్పటి కాలంలో ప్రజల జీవన విధానానికి చాలా తేడా ఉంది. అప్పటి ప్రజలు చిన్న గుడిసెలలో జీవనం కొనసాగిస్తూ వారికిన పనిని చేసుకుంటూ ఏలాంటి కలుషం లేకుండా స్వేచ్ఛమైన గాలిని పీల్చుకుంటూ గంజి, జొన్న లేదా సజ్జ లేదా రాగి సంకటి లాంటి జీవనం కొనసాగించారు. అందుకే ఆ ప్రజలు 100 సం॥రాలకు పైగా బతకడం జరిగింది. ఇది మా ఊరు గ్రామ ప్రజల జీవన విధానం.

## 7). సామాజిక వర్గాల సహజీవనం

మా గ్రామంలో సామాజిక వర్గాల సహజీవనం గురించి చెప్పాలంటే సామాజిక వర్గాలు ఎన్నో ఉన్నాయి కాని, మా గ్రామంలో 'రెడ్డి' సామాజిక వర్గం సహజీవనం చాలా ముఖ్యం. ఎందుకంటే రెడ్డి వర్గం బయట వారికి విడిపోయినట్లుగా ఉండి వాళ్ళ మధ్యలో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకుని పేద వారిని అణగ ద్రొక్కివేయాలని అనుకుంటారు. మరికొందరు "రెడ్డి" వర్గం బయట వారికి కలిసినట్లుగా వారిలోపల మాట్లాడకుండా ఉంటారు. ఏది ఏమి అయినప్పటికి కొంత మంది "రెడ్డి" వర్గం వేరే పట్టణాలకు వెళ్ళి అక్కడనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటారు. మరికొందరు చిన్న గ్రామంలో ఉమ్మడిగా జీవిస్తుంటారు. కాని ఇప్పుడు మా గ్రామంలో "రెడ్డి" వర్గానికి చెందిన నాలుగు, మూడు కుటుంబాలు వ్యవసాయాన్ని వారే సాగు చేస్తున్నారు.

"పేద" వర్గానికి చెందిన వారు అయితే తమకు ఉన్న దాంట్లో కష్టపడుతూ వారి సహజీవనాన్ని కొనసాగిస్తున్నారు. 'పేద" వర్గంకు చెందిన వారిలో చాలా రకాల కులాలు ఉన్నాయి. మా గ్రామంలో అయితే కురువ, ఉప్పరి(సగర), బోయ, తెలుగు వారు, ముష్టి మరియు వడ్డె వారు ఉన్నారు. "పేద" వర్గంలో కూడా కొందరు తెలివి ఉన్న వారు, పెద్ద బుద్ధి ఉన్న వారు కూడా ఉన్నారు. "పేద" వర్గానికి చెందిన వారు మా గ్రామంలో దాదాపుగా అభివృద్ధి చెందని వారు ఉన్నారు.

ఇది మా గ్రామ సామాజిక వర్గాల సహజీవనం దీంతో పాటు రెండు వర్గాల మధ్య వావివరుసల పిలుపులు కూడా ఉన్నాయి.

## 3. ఆర్థిక అంశాలు

### i). పండించే పంటలు:-

మా గ్రామంలో చాలా రకాల పంటలు పండిస్తారు. ఆ పంటలు ప్రజలకు సహాయపడేవిగా ఉంటాయి. ఉదాహరణకు పండ్ల తోటలు ప్రజల ఆరోగ్యంకు సహాయం చేస్తాయి. అలాగే మా గ్రామంలో మిరప, పత్తి, బత్తాయి, వరి, మునగకాయ, వేరుశనగ, కాకరకాయ, బీరకాయ, చిక్కుడుకాయ, బంతి, అలచంద, మినుము, పెసళ్ళు, బెండకాయ, టమాట, వంకాయ మరియు ఆముదం వంటి వివిధ రకాలకు చెందినటువంటి పంటలు పండిస్తారు.

1). మిరప తోట




మిరప తోట మా గ్రామంలో రెండో ప్రధానమైన పంటగా అతి ఎక్కువగా సాగుచేస్తారు. ఎందుకంటే ఎప్పుడు ఎవరికి "మిరప పంట" ఎలాంటి నష్టాన్ని ఇవ్వలేదు. కొందరికి అధిక లాభములు వస్తే మరికొందరికి తక్కువ లాభాలు వస్తాయి. పంటను, పంటను బట్టి లాభాలు వస్తాయి. పత్తి తరువాత మిరపను అధికంగా పండిస్తారు. పత్తి కూడా చాలా లాభాలను తెస్తుంది. పత్తిలో రెండు రకాలు:- అవి:- 1. సీడు, 2. కమర్షియల్ సీడు ఈ పంటలలో సీడు పత్తి అధిక లాభాలను తెస్తుంది. కొందరు ఆ లాభాలతో వారికి ఉన్న అప్పులు తీరడం, ధనవంతులు కావడం జరుగుతుంది. అందుకే పత్తిని "తెల్లబంగారం" అని అంటారు. ఇది మా గ్రామంలో మిరప, పత్తి పరిస్థితి.

## 2). వేరుశనగ



వేరుశనగ పంట ఎక్కువ దిగుబడిని ఇవ్వాలంటే చాలా రకాల ధానాలను పాటించాలి. ప్రస్తుతం మా గ్రామంలో వేరుశనగ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఎందుకంటే పంటను వేసిన వాళ్ళు అది ఎక్కువగా లాభాన్ని తేవట్లేదని ఎవరు పండించటం లేదు. ఒకప్పుడు వేరుశనగ పంటకు ఇప్పుడు వేరుశనగ పంటకు చాలా మార్పు ఉంది.

## 3). వరి



వరి, ఈ పంట సంవత్సరంలో 1 నుంచి 2 సార్లు వెయ్యడం మాత్రమే జరుగుతుంది. ఒక్కసారి వేసినవారు మరోసారి సాగుచేయడానికి చాలా రకాలుగా ఆలోచిస్తారు. ఒక రకంగా "నీరు" ప్రకారం ఎందుకంటే వరికి ఎప్పుడూ నీళ్ళు అవసరం. మరో రకంగా చెప్పాలంటే మొదటిసారి "వరి" ని వేసినప్పుడు అధిక లాభం రాకపోతే లేదా దాని ఖర్చు దానికి కూడా సరికాక పోతే దానికి ప్రత్యామ్నాయంగా వేరే పంటను వెయ్యడం జరుగుతుంది. ఇది మా గ్రామంలోని "వరి" పంట పరిస్థితి.

## 11. బత్తాయి తోట




మా గ్రామంలో బత్తాయి తోట 3 నుంచి 5 ఎకరాలలోపు పండిస్తున్నారు. బత్తాయి తోట పండ్లకు సంబంధించిన తోట. ఇది 1 సంవత్సరంలో 2 నుంచి 3 పంటలు చేతికి వస్తుంది. ఖర్చు కూడా ఎక్కువ గానే ఉంటుంది. ఈ పంటను పండించే వాళ్ళు కాకుండా వేరే వారు గుత్తకు తీసుకొని వారే ఆ పంట మొత్తాన్ని చూసుకోవలసి ఉంటుంది. పండ్లను కూడా వాళ్ళే అమ్మాలి. ఈ బత్తాయి తోటలు చాలా లాభాలు ఉన్నాయి. డబ్బు కూడా ఎక్కువగానే వస్తుంది.

మా గ్రామంలో ఉన్నటువంటి నేలలు ఏమిటంటే ఒకచోట ఒక రకంగా నల్లరేగడి, ఎర్రరేగడి ఇంకోచోట రాతి నేల ఇసుకనేల ఇలా ఉన్నాయి.




## ii. వివిధ రకమైన వృత్తులు:-

మా గ్రామంలో చాలా రకమైన వృత్తులు ఉన్నాయి. ఒక్కొక్క కులంకు ఒక్కొక్క రకమైన వృత్తి ఉంది. వడ్రంగి వారికి వివిధ రకమైన తలుపులు లేదా నాగళ్లు ఇలా చెక్కకు సంబంధించిన వస్తువులను తయారుచేసేవారు. కాని వడ్రంగికి సంబంధించిన ఒక్క కుటుంబం మాత్రమే స్థిరపడింది. ఆ కుటుంబం కూడా వడ్రంగి పనులను ఆపివేసింది. అలాగే ఉప్పరి, వడ్డె, బోయ, కుర్వ, తెలుగు మరియు రెడ్డి కులాల వారు ఉన్నారు. వడ్డె వారు మెట్టే పని చేయడం, కురువ వాళ్ళు గొర్రెలను కాయడం వాళ్ళ వృత్తి, వడ్డె మరియు కురువ వాళ్ళ వృత్తులు మాత్రం ఇప్పటికి ఉన్నాయి.

## iii. విద్యుత్ సౌకర్యం లేని కాలంలో వ్యవసాయం పండించే విధానం:-

విద్యుత్ సౌకర్యం లేని కాలంలో వ్యవసాయాన్ని ఎక్కువగా పండించే వాళ్ళు కాదు. ఒకవేళ పండించిన వర్షాకాలంలో మాత్రమే పంటలను పండించేవారు. వర్షాకాలంలో పండించే పంటలనే "ఖరీఫ్ పంటలు" అని అంటారు. ఒకవేళ కాలువల సౌకర్యం ఉంటే కాలువల నీటి ద్వారా పండించేవారు. లేదా చెరువుల నుండి పండించేవారు.

## iv. పాడి పంటలు, గొర్రెలు, బర్రెలు, ఆవులు, కోళ్ల పెంపకం:-

మా గ్రామంలో పాడి పంటలకు సంబంధించిన బర్రెలు (గేదెలు) పెంపకం ఎక్కువగా ఉంది. వ్యవసాయంలో సంప్రదాయక పంటలే కాకుండా... పాడి రంగానికి కీలక స్థానం ఉంది. అయితే వ్యవసాయం చేసినంతగా పాడి రంగానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. డైరీ, మేకలు, గొర్రెలు, ఆవులు, కోళ్ల పెంపకం అనుకున్నంతగా పెరగడం లేదు. ఈ రంగంలో అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుంటే.. ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా డైరీ బిజినెస్ లాభదాయకంగా ఉంటుంది. ప్రస్తుత కాలంలో అన్నీ రెడీమేడ్ గా మారిపోయాయి. గతంలో గ్రామాల్లో ప్రతి ఇంటికి గేదెలు, ఆవులు, కోళ్ల

ఉండేవి. కానీ ఇప్పుడు పరిస్థితి మారుతున్నది. గ్రామాలకు కూడా పాకెట్ పాలు సర్వీసులు ఇస్తున్నాయి. దీంతో డైరీ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా నిరుద్యోగ యువత డైరీ బిజినెస్ పై దృష్టి సారిస్తే చాలా మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే చాలా మంది డైరీ బిజినెస్ లో సక్సెస్ అయ్యారు.

అలాగే గొర్రెల పెంపకం కూడా ఉంది. మా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి మాత్రమే 21 గొర్రెలను అందించడం జరిగింది. అలాగే కోళ్ళను కూడా చాలా మంది పెంచుతున్నారు. 3 సం||ల క్రిందట కోళ్ళ ఫారం ఉండేది. ప్రస్తుతం దాన్ని మూసివేయడం జరిగింది. ఈ ఫారంలో బాయిలర్ కోళ్ళను పెంచేవారు. వీటిని రసాయన మందుల ద్వారా తక్కువ రోజులలో పెరిగే విధంగా ఈ ఫారంను కొనసాగించేవారు. ఈ బాయిలర్ కోళ్ళు ఆరోగ్యానికి హానికరం అని చెప్పవచ్చు. అందుకే మా గ్రామంలోని చాలావరకు ప్రజలు నాటుకోళ్ళను పెంచేవారు.

## V). వీధి దీపాలు:-

వీధి దీపాలు ఒకప్పుడు లేవు. ఒకవేళ ఉన్నా సరిగ్గా వెలిగేవి కావు లేదా తక్కువ రోజులలో పాడైపోయేవి. అదే ప్రస్తుతం ప్రతి వీధికి వీధి దీపాలు ఉన్నాయి అవి కూడా సరిగ్గా వెలుతురును ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ లేకపోతే వారికి చెప్పడం జరిగితే వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. మా గ్రామంలో మాత్రం వీధి దీపాలు మాత్రం ఉన్నాయి.

vi). పాఠశాల, విద్యుత్ సౌకర్యం వచ్చిన తొలినాళ్ళలో కలిగిన పరిణామాలు, ప్రస్తుత స్థితి గతులు:-

మా గ్రామంలో పాఠశాల ప్రారంభంలో ఎక్కువ మంది పిల్లలు గాని, విద్యార్థులు గాని హాజరు కాలేకపోయేవారు. లేదా వారిని చదివించేవారు కాదు. ప్రస్తుతం నాటికి చాలా మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అప్పటికి, ఇప్పటికి చాలా మార్పు వచ్చింది. అప్పట్లో పాఠశాల అంటే తెలిసేది ఉండేది కాదు. కాని ఇప్పుడు పాఠశాల అంటే విద్యను బోధించి తెలివిని పెంచేది అని ప్రతి మనిషికి తెలిసేలా పరిణామం చెందింది.

విద్యుత్ సౌకర్యం అనేది అప్పటికి, ప్రస్తుతం నాటికి చాలా మార్పు వచ్చింది. విద్యుత్ అనేది ఒకప్పుడు ఎక్కువగా ఉండేది కాదు. దానికి బదులుగా క్రొవ్వొత్తులు, లేదా దీపాలను వెలిగించుకునేవారు. అదే ప్రస్తుత నాటికి విద్యుత్ అనేది చాలా అవసరంగా మారింది. దానికి కారణం మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారడం, వివిధ రంగాలు అభివృద్ధి చెందడం వల్ల వాటికి విద్యుత్ అవసరంగా మారింది. విద్యుత్ అనేది నీళ్ళతో ఏర్పడింది. అదే నీరు లేకపోతే విద్యుత్ లేకుండా పోతుంది. కాబట్టి ప్రతి ఒకరు మనిషి కర్తవ్యంగా నీరును వృథా చేయకపోవడమే.

vii). తోటలు, వ్యాపారాలు:-

మా గ్రామంలో చాలా రకాలైన తోటలు ఉన్నాయి. వాటికి ఉదాహరణగా బత్తాయి, మిరప, పత్తి, వేరుశనగా, మునగకాయ, బంతి ఇలా తోటలను పండించటం జరుగుతుంది. అలాగే వ్యాపారాలు అంటే పెద్ద పెద్ద వ్యాపారాలు ఏమి కాకుండా చిన్న చిన్న దుకాణాలు వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. వారి ఆర్థిక స్థితులకు అనుగుణంగా వ్యాపారాలను నడుపుతున్నారు.

తోటలను పండించేవారు, వ్యాపారాలను నడిపేవారు కాని వారికి లాభం

వచ్చే విధంగా చూసుకుంటారు. ఈ విధంగా వారు కష్టపడటం జరుగుతుంది.

## VIII. గ్రామానికి సంబంధించిన ప్రత్యేక పండుగలు, ఉత్సవాలు మరియు జాతరలు:-

మా గ్రామంలో ప్రత్యేకించి ఉత్సవాలు, పండుగలు జరగవు. పండుగలు మాత్రం సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవాలు అంటూ ప్రత్యేకించి ఏమి ఉండవు. దసరా పండుగ రోజు మాత్రం రథోత్సవ కార్యక్రమం జరుగుతుంది. జాతరల క్రిందటికి వస్తే 2 సం॥ల ఒకసారి సవారమ్మ జాతర జరుగుతుంది. ఈ జాతర చిన్నగా జరిగిన అంగరంగ వైభవంగా జరుగుతుంది.

## IX. గ్రామంలో గ్రామ చరిత్ర తెలిసిన వయోవృద్ధులు, రాజకీయ నాయకుల జ్ఞాపకాలు:-

మా గ్రామంలో ప్రస్తుతం మా గ్రామ చరిత్ర తెలిసిన వారు ఎవరు లేరు. వృద్ధులు ఉన్నప్పటికి గ్రామ చరిత్ర పట్ల ఏలాంటి అవగాహన లేదు. అలాగే రాజకీయ నాయకుల జ్ఞాపకాలు ఏమి లేవు. ప్రస్తుతం అయితే మన జిల్లా జోగులాంబ గద్వాల జిల్లాకు "MLA" పదవిలో కొనసాగుతున్నారు. ఆయనే కృష్ణమోహన్ రెడ్డి, ఇతను TRS పార్టీకి చెందిన వ్యక్తి.

## X. గ్రామీణ పారిశుద్ధ్య వ్యవస్థ అప్పుడు, ఇప్పుడు:-

మా గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ అప్పుడు అధ్వాన్నంగా ఉండేది. ప్రస్తుతం అయితే పారిశుద్ధ్య వ్యవస్థలో చాలా మార్పు వచ్చింది. అనారోగ్య సమస్యలు కూడా తగ్గాయి. ప్రస్తుతం గ్రామంలోని వివిధ ఇళ్ళ చెత్తను ఊరు బయట వేయడం జరుగుతుంది. ఇలా చేయడం వల్ల చెత్త ఎక్కడపడితే అక్కడ కాకుండా ఒక చోట ఉంటుంది. దానిని కాల్చి వేయడం కూడా జరుగుతుంది. అలా మట్టిలో కలిసిపోవడం జరుగుతుంది.

### i). ఒకప్పటి జీవనగతులు ఇప్పటి స్థితిగతుల మధ్య తేడాలు:-

మా గ్రామంలో ఒకప్పటి జీవనగతులకు, ఇప్పటి స్థితిగతులకు చాలా తేడా ఉంది. ఒకప్పటి జీవనగతులు అనేవి చాలా దారుణంగా ఉండేవి. అంటే ఏ కులంవారు ఆ కులంవారే పెళ్లి చేసుకోవాలని మరియు బాల్యవివాహాలు అలాగే ఆడవారిని చులకనగా చూడటం మరియు ధనవంతుల క్రింద పేదవారు పనిచేయడం జరిగేవి ఇలా ఎన్నో పరిస్థితులు ఒకప్పటి జీవనగతులు.

ఇప్పటి స్థితిగతులు అయితే కులం అనేది కేవలం వారి సమాజంలో గుర్తింపు కోసమే అనేది కాకుండా వివిధ వర్ణాల మధ్య బంధుత్వం ఏర్పడింది. బాల్యవివాహాలు రద్దు కావడం, ధనవంతుల క్రింద పేదవారు పని చేయకుండా వారి పని వారే చేసుకుంటూ స్వేచ్ఛగా జీవించేలా ఉన్నాయి. ఇప్పటి స్థితిగతులు పేదవారికి, ధనవంతులకు బంధుత్వం ఏర్పాటు చేయడంలో కూడా తోడ్పడింది.

### ii). వివిధ వృత్తుల మధ్య సమన్వయం:-

మా గ్రామంలో వివిధ వృత్తుల మధ్య సమన్వయం బాగానే ఉంది. ఒకరికి మరొకరు సహాయం అందించుకోవడం జరుగుతుంది.

## 4. సామాజిక అంశాలు:-

### i). గ్రామంలో కులాల మధ్య, మతాల మధ్య ఉండే అనుబంధాలు:-

మా గ్రామంలో కులాల అంటూ ఏమీ లేవు. ఒకే ఒక హిందూ మతం ఉంది. ఆ హిందూ మతంలో వివిధ కులాలు ఉన్నప్పటికీ కులాల మధ్య సత్సంబంధాలు, ప్రేమానుభావాలు ఉన్నాయి. ఒకరినొకరు బంధుత్వాలతో పిలుచుకోవడం జరుగుతుంది. ఇలా కులాల మధ్య సంతోషాలు ఏర్పడటం. ఇలా ఉండటం వల్ల కులం అనే వ్యతిరేకతే తొలగింపబడుతుంది. ప్రజల మధ్య ఐక్యమత్యతలు ఉంటాయి.

. సామాజిక వర్గాల మధ్య పలకరింపులు ప్రాముఖ్యతలు:-

అసలు సామాజిక వర్గం అంటే అర్థం ఒక విధమైన జీవన సరళిని కొనసాగిస్తూ వచ్చిన సామాజిక వర్గాలకు కులాలు అని పేరు.

మా గ్రామంలోని సామాజిక వర్గాల మధ్య పలకరింపులు ప్రస్తుతం ంతే తగ్గింది దానికి కారణం ఆస్తులు, డబ్బులు కారణం. ప్రస్తుతం ఏ పనికైనా బ్బు అవసరంగా మారింది కావున పలకరింపులు తగ్గాయి. అదే ఒకప్పుడు తి మనిషి మధ్య పలకరింపులు, ప్రాముఖ్యతలు చాలా సంతోషంగా ఇచ్చేవి. స్తుతం బంధుత్వాల మధ్య పలకరింపులు తగ్గినప్పటికి సామాజిక వర్గాల ధ్య పలకరింపులు, ప్రాముఖ్యతలు ఎంతో సంతోషంగా పెంచుతున్నాయి.

. సాంస్కృతిక అంశాలు:-

. గ్రామానికి సంబంధించిన జాతరలు:-

మా గ్రామానికి సంబంధించి ఒకే ఒక జాతర జరుగుతుంది. అది డాది 2 సం॥లకు ఒకసారి. సవరమ్మ జాతర చిన్నదిగా జరిగిన అంగరంగా రుగుతుంది. ఈ జాతరలో గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి అందరూ సి పాల్గొంటారు. సవరమ్మ జాతరలో గొర్రెలను బలి ఇవ్వడం జరుగుతుంది. ా గ్రామంలోని ఇంటింటికి బంధువులు వచ్చి ఆనందంగా సమయాన్ని డుపుకుంటారు.

. అక్షరాస్యత - నిరుద్యోగం:-

మా గ్రామంలో అక్షరాస్యత అనేది పెరుగుతూ వస్తుంది. అక్షరాస్యత రగడం వల్ల గ్రామాన్ని అభివృద్ధి చెందడం సాధ్యంగా ఉంటుంది. మా ామంలో ప్రస్తుతం 72%. గా ఉన్నది. మిగిలిన నిరక్షరాస్యత శాతం 8% ముందు ముందూ తగ్గుతూ వస్తుంది. అలాగే అక్షరాస్యత పెరుగుతూ న్నప్పటికి నిరుద్యోగుల సంఖ్యలో ఎలాంటి మార్పు లేదు. ఎందుకంటే చదువును మధ్యలో ఆపివేయడం జరుగుతుంది. లేదా ప్రభుత్వం ఎక్కువగా

ఉద్యోగాలను కల్పించకపోవడమే కారణం.

## 6. తెలంగాణలో ఉద్యమం - పునర్నిర్మాణం:-

### 1). తెలంగాణ వచ్చిన తరువాత మా ఊర్లో స్పష్టంగా కనిపిస్తున్న మార్పులు:-

మా గ్రామంలో తెలంగాణ వచ్చిన తరువాత చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. స్పష్టంగా కనిపిస్తున్న మార్పులు లేవు కాని, కేవలం మార్పు మాత్రమే చోటుచేసుకున్నాయి. మా గ్రామంలో నీళ్ళ ట్యాంకును, గ్రామ పంచాయితీ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే కొన్ని వీధుల్లో వీధి లైట్లను ఏర్పాటుచేశారు, మరికొన్ని వీధుల్లో వీధి లైట్లను వేయలేదు ఈ విషయంలో మార్పు అస్పష్టంగా కనిపిస్తుంది. దీంతోపాటు వీధి దీపాలను కూడా ఏర్పాటుచేశారు.

అలాగే ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలను కూల్చి కొంతే భవనంకు ప్రారంభించారు. ఇవి తెలంగాణ వచ్చిన తరువాత మా ఊర్లో కనిపిస్తున్న మార్పులు.

ii). మా ఊరు అదనపు సమాచారం:-

# బూరెడ్డి పల్లి గ్రామం





* ఊరు విస్తీర్ణం:- 4.5 చదరపు కిలో మీటర్లు

* మొత్తం జనాభా:- 1158

  పురుషులు:- 588

  స్త్రీలు:- 570

* భూమి విస్తీర్ణం:- 720 ఎకరాలు

* పండించే భూమి విస్తీర్ణం:- 720 ఎకరాలు

* బోరు బావుల సంఖ్య:- 275

* పురుషులలోని (అక్షరాస్యులు):- 72%

  పురుషులలోని (నిరక్షరాస్యులు):- 28%

* స్త్రీలలోని (అక్షరాస్యులు):- 70%

  స్త్రీలలోని (నిరక్షరాస్యులు):- 30%

* ఓటర్ల సంఖ్య:- 889